ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్రవ్యాప్తంగా చంద్రన్న పెన్షన్ల పండుగ వైభవంగా జరుగుతోందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వం పార్వతీపురంకు నూతనంగా మంజూరు చేసిన 80 వితంతు పెన్షన్లను శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఉదయం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే విజయచంద్ర క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1న ఒక్కరోజే లక్ష మందికి కొత్తగా వితంతు పెన్షన్లు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పెద్ద మొత్తంలో పెన్షన్ డబ్బులు అందజేస్తున్నామని చెప్పారు. 2021 నుండి వైసిపి ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన వితంతువులకు కూడా కూటమి ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని విధంగా పి 4 విధానం ద్వారా పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారని ఆ ప్రక్రియ మంచి ఫలితాన్ని ఇస్తుందని వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలను వేధిస్తే చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదరిస్తుందని స్పష్టం చేశారు అభివృద్ధి సంక్షేమ రంగాలను సమపాళ్లల్లో అమలు చేస్తూ దేశంలోనే ఏపీని, నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు అధికారులు, మెప్మా ఎండి, కౌన్సిలర్స్, టిడిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే.

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం మన్యం జిల్లా, కురు పాం నియోజకవర్గంలో గుమ్మలక్ష్మీ పురం, కురుపాం మండల హెడ్ క్వార్టర్ లో, గరుగుబిల్లి మండలం ఖడ్గవలస గ్రామంలో కొత్త పెన్షన్స్ (స్పౌజ్) పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ & కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోతే ఆ పెన్షన్ భార్యకు (స్పౌజ్) ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అద్దాకుల నరేష్, కె కొండయ్య, ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, నాయకులు చిన్న, రాజేష్, రామారావు, దొరబాబు, నాగమణి, హైమావతి, జానకి, రాజు, రమణమూర్తి, పురుషోత్తం నాయుడు, తవిటి నాయుడు, మధుసూదన్ రావు, రాంబాబు, దివాకర్, సత్యనారాయణ, శివ, శంకర్రావు, గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎమ్మార్వో శేఖర్, కురుపాం ఎంపీడీవో నాగభూషణరావు , గరుగుబిల్లి ఎంపీడీవో పైడితల్లి సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ వసతి గృహాల తనిఖీలు



విశాలాంధ్ర-పాలకొండ: పాల కొండ పట్టణంలో ఉన్నటువంటి వసతి గృహాలను సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు బాలుర పోస్టు మెట్రిక్ వసతి గృహంలో ఉన్నటువంటి విద్యార్థులతో మాట్లాడారు ఈ వసతి గృహములో సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు వసతి గృహంలో ఉన్నటువంటి విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరు కూడా కళాశాలలకు వెళ్లి విద్యని అభ్యసించాలని అన్నారు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు వారితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

నేడుగుచ్చిమిలో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతానగరం: జిల్లాలో అన్నదాత సుఖీభవ క్రింద రూ.83.65 కోట్లు రైతుల ఖాతాలోనేడు జమ కానుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ కార్యక్రమం ద్వారా నియోజక వర్గంలోని పార్వతీపురం మండలంలో 8వేల 752రైతులకు రూ.6.13 కోట్లు, సీతానగరం మండలంలో 8వేల736రైతులకు రూ.6.12 కోట్లు, బలిజిపేటమండలంలో 7వేల317 రూ.5.12 కోట్లు నేరుగా రైతుల ఖాతాలో జమ జరుగుతుందన్నారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లోను కార్యక్రమం ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు.

అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన

విశాలాంధ్ర-కురుపాం : అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఎంపీడీవో బి వై నాగభూషణరావు ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పౌజ్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి,మండల కన్వీనర్ కెవి కొండయ్య, ఈఓపిఆర్డి వై. వెంకటనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

దురిబిలి పరిసరాల్లో ఏనుగులు సంచారం



విశాలాంధ్ర-కురుపాం: మండలం లోని బియ్యాలవలస పంచాయతీ దురిబిలి గ్రామ పరిసర కొండల్లో గల జీడి, మామిడి తోటల్లో శుక్రవారం ఏనుగులు గుంపు సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ గిరిజన ప్రజలు పోడు వ్యవసాయం నిమిత్తం కొండలు పైకి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ వెళ్లాలని అలాగే పరిసర ప్రాంతాల ప్రజలు ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆ రహదారి వెంట ప్రయాణించాలని సూచిస్తున్నారు.

పైనాపిల్ పార్కుకు జిల్లా అనుకూలం

మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్

విశాలాంధ్ర-పార్వతీపురం: పైనాపిల్ పార్కుకు జిల్లా అనుకూలమని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. విదేశాల్లో పైనాపిల్ కు మంచి గిరాకీ ఉందని, ఈ ప్రాంతంలో పైనాపిల్ దిగుబడి అధికంగా ఉన్నందున, పార్కు ఏర్పాటుకు ఎంతో అనుకూలంగా ఉంటుందని సూచించారు. యూనిట్ స్థాపనకు అవసరమైన శిక్షణను నిపుణులతో ఇప్పిస్తామని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మెప్మా అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పేదరికం నుంచి మహిళలు బయటపడి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలనేదే మెప్మా ఆశయమని, ఆ దిశగా కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని అధికారులను కోరారు. పట్టణ మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని అన్నారు. ముఖ్యంగా కొత్త యూనిట్లను మహిళలతో స్థాపించాలని, ఏర్పాటైన యూనిట్ల ఫోటోలను ఆన్ లైన్ నందు అప్ లోడ్ చేయాలని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు చెత్త నుంచి సంపదను సృష్టిస్తున్నారని, వర్మీ కంపోస్టుకు మంచి గిరాకీ ఉన్నందున, ఇంటి వద్దనే వర్మీ కంపోస్టును తయారుచేసి విక్రయించవచ్చని అన్నారు. అలాగే టెర్రస్ గార్డెన్ ద్వారా ఆకు, కూరగాయల ఫలసాయం చేసి లబ్ధిని పొందే అవకాశం ఉన్నందున, వాటిపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళా పారిశ్రామికవేత్త రావాలనేది ముఖ్యమంత్రి లక్ష్యమని, అందుకు తగిన విధంగా యూనిట్లు తెలియజేయాలని సూచించారు. త్వరలో మెప్మా సాధించే విజయాలు, నిర్వహించే కార్యకలాపాలపై న్యూస్ లేటరును అందుబాటులోకి తీసుకువచ్చేలా ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో మెప్మా పథక సంచాలకులు జి.వి.చిట్టిరాజు, సాంకేతిక నిపుణులు, సిఎంఎంలు, సీఓలు, డిఈఓలు, సిఎల్ఆర్పీలు, టీఎల్ఎఫ్ ఆర్పీలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వద్దు

ఐటిడిఏ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ...

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : గిరిజన ప్రాంతంలో చదివే విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉన్న అశ్రద్ధ చూపించిన అటువంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ హెచ్చరించారు. ఎప్పటికప్పుడు విద్యార్థులు బాగోగులు చూడాల్సిన బాధ్యత సంక్షేమ, వైద్యాధికారులపై ఉందని తేల్చిచెప్పారు. ఇకపై ఇటువంటివి పునరావృతం కారాదని, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికీ అనారోగ్యానికి గురైతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని పిఓ స్పష్టం చేశారు. మండలంలోని డోకిశీల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అనారోగ్యానికి గురైన నేపథ్యంలో పత్రికల్లో వచ్చిన కథనాలకు ఆయన స్పందించారు. శుక్రవారం వసతిగృహాన్ని సందర్శించి జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులను పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకొని, విద్యార్థులకు ధైర్యం చెప్పారు. విద్యార్థులకు వేడి చేసి చల్లార్చిన నీటిని అందుబాటులో ఉంచాలని అలాగే ఆహార పదార్థాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం వసతి గృహ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బందితో ఆయన సమీ క్షించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర సమయంలో వినియోగించేందుకు అన్ని మందులను అందుబాటు లో ఉంచుకోవాలని ఆదేశించారు. మందుల కొరత ఉండరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. సమయానుకూలంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని, తగిన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎఎన్ఎం, ఆశా వర్కర్లు విద్యార్థులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, అనుమానంగా ఉంటే రక్తపరీక్షలు నిర్వహించి, వ్యాధులను నిర్ధారించాలని వివరించారు. మలేరియా, డెంగ్యూ, చికిన్ గున్యా వంటివి రాకుండా దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ప్రామాణిక విద్య, నాణ్యమైన ఆహారం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హితవు పలికారు. ఆయన వెంట డిడి ఆర్. కృష్ణవేణి, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సుగుణ కుమారి

విశాలాంధ్ర-కొమరాద: పుట్టిన పసిపిల్లలకు ఆరు నెలలపాటు తల్లిపాలుతోనే ఎంతో ఆరోగ్యం కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి జి సుగుణ కుమారి అన్నారు. మండల కేంద్రంలో అంగన్వాడి 5వ కేంద్రంలో తల్లిపాలు ప్రతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం వినియోగం పై వివరించారు. పుట్టిన ప్రతి పిల్లలకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యమని అలాగే పసిపిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని కలిగిన పదార్థాలు ఉంటాయి కాబట్టి ప్రతి తల్లి తమ పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారం తో ఆరోగ్యం సాధ్యమని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న బాలామృతం తదితర పథకాలతో గర్భిణీలకు రక్తహీనత లేకుండా ఉంటుందన్నార పుట్టిన పసిపిల్లల నుంచి ఏడాది వరకు తప్పనిసరిగా తల్లి పాలు పట్టినట్లయితే ఆ పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. తల్లిపాలు పట్టని పసిపిల్లలకు అనారోగ్యానికి మాటిమాటికీ గురవుతూ ఉంటారని తెలిపారు. ఇప్పుడున్న తల్లిలో తల్లిపాలు పట్టేందుకు ఆసక్తి చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తల్లిపాలు దూరం చేస్తే పసిపిల్లలు పూర్తిగా నీరసంగా ఉండే పరిస్థితి ఉంటుందన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. విక్రాంపురం సెక్టర్ పరిధిలో గల అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ బంగారమా ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ లు, సెక్టర్ యూనియన్ నాయకులు ఎస్ అనురాధ, జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశు మరణాలపై నిర్లక్ష్యం తగదు

గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాక్రిష్ణ

విశాలాంధ్ర-పాడేరు/పెదబయలు : పాడేరు, అరకు నియోజక వర్గాల వ్యాప్తంగా నవ జాత శిశు మరణాలు సంభవిస్తున్నప్పటికి జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం తగదని మరణాల మూలలపై అధ్యయనం చేయాలని నివారణకై చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించడం తగదని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాక్రిష్ణ అన్నారు శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఆదివాసీల పట్ల ఇంత నిర్లక్ష్యంగా ఉండడం ఎంత వరకు సమంజసమని,గత కొన్ని నెలల వ్యవధిలో నవ జాత శిశు మరణాలు సంభవిస్తున్నప్పటికి జిల్లా అధికార్లకు గాని, సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గానీ దాని మూలాలు అధ్యాయానికి కనీసం కమిటీ కూడా వేయలేక పోయారని ఇది చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ఎపిడెమిక్ సీజన్ ప్రారంభం కావడంతో గిరిజనులు వివిధ రోగాల బారిన పడి మృత్యువాత పడుతూ ఉన్నారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత పుష్కలంగా ఉందని, దానికి తోడు మారుమూల అధికవర్షాల కారణంగా బాలింతలు బయటికి వచ్చే అవకాశాలు లేదని , గ్రామ సందర్శనలో వైద్యాధి కారులు, సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వెళ్లక సమయానికి నవ జాత శిశు సంరక్షణ వైద్య సేవలు అందించపోవడంవల్లె మృత్యువాత పడుతూనే ఉన్నారని భావించాల్సి వస్తుందని, లేదా ఏ ఇతర కారణాల రీత్యా చనిపోతున్నారు వాటి మూలాలు ఎందుకు కనుగొలేదని ప్రశ్నించారు. అధికార్లు జిల్లా కేంద్రంలో కూర్చొని ప్రకటనలకే పరిమితం కావడం కాదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో సందర్శన చేస్తే లోటుపాట్లు తెలుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక మంది నవ జాత శిశు మరణాలు జరిగి తల్లిదండ్రులు కు శోకాన్ని మిగిల్చిందనీ, ఈ తప్పు ఎవరిపై నెట్టలో అధికార్లే చెప్పాలన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరల ఇదే పునరావృతంజరిగుతే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే శిరీషాదేవి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి: సామాజిక పెంక్షన్ల పంపిణీలో భాగంగా మండ లానికి వచ్చిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి భాస్కర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి మరియు సంక్షేమం తో ముందుకు నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమని అన్నారు, రాజవొమ్మంగి మండలం లోని త%శీ%టికొండ, దూసరిపాము, రాజవొమ్మంగి గ్రామాల్లో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫెంక్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ వెళ్లి ఫింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. అలాగే త్వరలో మరిన్ని నూతన ఫింఛన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో నియోజకవర్గం పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాన్ యాదవ్,ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, రాజవొమ్మంగి మండలపార్టీ అధ్యక్షులు జి పెద్దిరాజు, మాజీ అధ్యక్షులు జి తాతారావు, స్థానిక సర్పంచ్ శుభలక్ష్మి,ఎంపిటిసి సత్తిబాబు,ఎంపిడిఓ యాదగిరీశ్వరరావు, కూటమి పార్టీ నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు సంజీవని

జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లి పాలు తప్పనిసరి అని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఆయన ఇతర అధికారులతో కలిసి గోడ ప్రతిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపే తల్లిపాలు తప్పనిసరిగా త్రాగించాలని,తల్లి ముర్రు పాలు బిడ్డకు మొదటి సహజ టీకా అని తెలిపారు. ఇందులో ఉండే ప్రోటీన్లు,ఫ్యాటీ యాసిడ్స్, లాక్టోజ్,విటమిన్లు, ఇమ్యూనోగ్లోబ్యులిన్స్ బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు,రోగనిరోధక వవస్థ బలపడటానికి తోడ్పడతాయన్నారు. వ్యాధుల నుండి రక్షణ కలిగిస్తాయన్నారు.

ఆదివాసి వారోత్సవాలు జయప్రదం చేయండి

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ప్రపంచ ఆదివాసి వారోత్సవాలు జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ అన్నారు. మండలంలోని సాగర పంచాయతీ అడప వలస గ్రామంలో ప్రపంచ ఆదివాసి వారోత్సవాలను పురస్కరించుకొని గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ ఆదివాసులకు 100 శాతం ఉద్యోగం, ఉపాధ్యాయ రిజర్వేషన్ ను ఆగస్టు 9న ఉప ముఖ్యమంత్రి ప్రకటన చేయాలన్నారు. గిరిజన హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి, ప్రసాద్, మహాదేవ్, సురేష్ కుమార్, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో కుళ్ళిన గుడ్లు



విశాలాంధ్ర-దుంబ్రిగుడ: పేద విద్యార్థులకు ఉన్నత చదువు, ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షతో మధ్యాహ్న భోజనం అమలవుతుంది. క్షేత్రస్థాయిలో భోజనం మెనూ పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత పాఠశాల యాజమాన్యం, మండల స్థాయి అధికారులపై ఉంది. గుంటగన్నెల పంచాయతీ డోమంగిలోని గిరిజన ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు వడ్డించిన గుడ్లు కూలిపోయి ఉన్నాయి. గుడ్లు సరఫరా చేసే టెండర్ దారుడు నాసిరకం గుడ్లను సరవర చేస్తుండడంతో గిరిజన చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి సుందర్ రావు ను వివరణ కోరగా సీఆర్పీల ద్వారా గుడ్లు సరఫరా లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నమన్నారు. కుళ్ళిన గుడ్లు మరోసారి సరఫరా అయితే సంబంధిత టెండర్దారుడిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారికి ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు.

కొత్తగా 1824 మందికి వితంతు పెన్షన్స్ మంజూరు

జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ పాల్గొన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలోని మినుములూరులో గ్రామంలో జరిగిన పింఛన్ల పండుగ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు జాయింట్ కలెక్టర్ పింఛన్లను అందజేశారు. పింఛన్లు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ల పండగ జిల్లావ్యాప్తంగా జరుగుతోందని, జిల్లాలో ఈ నెల 1824 మందికి కొత్తగా స్పౌస్ పెన్షన్స్ మంజూరు అయ్యాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కనీస పింఛను నాలుగు వేల రూపాయలను అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు కింద వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, కదలలేని స్థితిలో ఉన్నవారికి, తదితర అన్ని రంగాలకు చెందిన వారికీ కనీస పింఛను నాలుగు వేల రూపాయలు కాగా గరిష్టంగా పదిహేను వేల రూపాయల వరకు అందించడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో 1,23,046 మందికి రూ.51.78 కోట్లు ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

ఆరోగ్యకరమైన భవితకు తొలి టీకా 'తల్లి ముర్రుపాలు'

ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి

విశాలాంధ్ర-చింతపల్లి : ఆరోగ్యకరమైన భవితకు శిశువులకు తొలి టీకా "తల్లి ముర్రు పాలు" అని ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని రాజు పాకల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చిన నాటి నుండి శిశువుకు జన్మనిచ్చే వరకు గర్భవతులు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. శిశువు జన్మించిన వెంటనే తల్లులు శిశువులకు ముర్రుపాలను త్రాగించాలన్నారు. అదే బిడ్డ భవితకు తొలి టీకా గా పనిచేస్తుందన్నారు. అదే క్రమంలో బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, శుభ్రత, పిల్లల పెరుగుదల, మైలురాళ్లు అంటే పిల్లలు శబ్దాన్ని చూసి స్పందించడం, మూడో నెలలో బోర్ల పడడం, ఆరో నెలలో కూర్చో గలగడం, తల్లులను, ఇతర కుటుంబ సభ్యులను చూసి స్పందించగలగడం మొదలైన పెరుగుదలలో ఏమైనా ఆలస్యం జరిగినా వెంటనే తల్లులు గుర్తించి ఆరోగ్య సిబ్బందికి చూపించాలని, ఆరు నెలలు పాటు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలన్నారు, తల్లిపాలు తాగడం బిడ్డ హక్కు -తొలి టీకా జీవితానికి కవచంగా ఉపయోగపడుతుందని, ఆరోగ్యకరమైన భవితకు తల్లి ముర్రు పాలు బలమైన పునాది అవుతుందని ఈ సందర్భంగా ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ గౌరీ, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు. ..

సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ

గోడ పత్రికను ఆవిష్కరణ

విశాలాంధ్ర-కొయ్యూరు: సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయా లని అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం అంతాడ పంచాయతీ మునసలి గ్రామంలో జిల్లాసిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుఉల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వాద పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనుల హక్కులనుప్రజల ఆస్తి ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆయన దుయ్య పట్టారు. సిపిఐ లోఅనేకమంది నాయకులు ప్రాతినిధ్యం వహించారని అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని అన్నారు ఈ జిల్లాలో స్వర్గీయ కామ్రేడ్ గొట్టేటి దేవుడు, కామ్రేడ్ బడుగు రామరాజ్యం, మేకా సూరిబాబు లాంటి మహానాయకులు ఉద్యమాల స్ఫూర్తితో వేగుచుక్కలయ్యారని సత్యనారాయణ అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఉల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గిరిజనులు వారి జీవన విధానానికి నేటికీ మారలేదని ప్రభుత్వాలు పూర్తిగా మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదని ముఖ్యంగా విద్య, వైద్యం ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. ప్రభుత్వాలు పాలకులు మారుతున్నారేతప్ప గిరిజనులు తలరాతలు మారడం లేదని వీటికి ఉద్యమాలు ఒకటే శరణ్యమని పోరాటాలతోనే సాధించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆగస్టు 16, 17 తేదీల్లో రంపచోడవరంలో జరిగే అల్లూరి జిల్లా మహాసభకు కార్యకర్తలు ప్రజలు అత్యధికంగా తరలివచ్చి ఈ సభలను జయప్రదంచేయాలని సత్యనారాయణ పిలుపునిచ్చారు. మహిళా సమైక్య నాయకులు ఎంపీటీసీ సత్యవాణి మాట్లాడ ుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తేవాల్సిన అవసరం ఉందని గిరిజన ప్రాంతంలో మహిళలు చాలా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు మహిళా సమాఖ్య రంపచోడవరం నాయకురాలు గోము దుర్గ మాట్లాడుతూ జిల్లా మహాసభలకు మహిళలు అత్యధికంగా తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేవుడు. మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వియ్యపు నానాజీ, సిపిఐ నాయకులు ఎం వివి సత్యనారాయణ ఉల్లి విజయ్ కుమార్ దారా మల్లేష పి చంద్రరావుకొయ్యూరు మండల నాయకులు పాల్గొన్నారు.

మండలానికి 132 వితంతు పెన్షన్లు

డిఆర్డిఎ పిడి సుధారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వితంతు పెన్షన్ లో భాగంగా పార్వతీపురం మండలానికి 132 అదనంగా వచ్చాయని ఈ పెన్షన్ నగదు తన మహిళ కుటుంబాన్ని పోషించుకోవడానికి ఎంతో దోహదపడుతుందని డిఆర్డిఎ పిడి సుధారాణి అన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె మండలంలోని వెంకంపేట, సూడిగాం గ్రామంలో పర్యటించి అర్హులకు పెన్షన్ నగదును అందజేశారు. ప్రభుత్వం అందజేసిన నగదుతో జీవనోపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ తో పాటు వెలుగు ఎపిఎం బలగ సన్నిబాబు, గ్రామ సర్పంచ్, కూటమి నాయకులు ఉన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పరిశీలించిన ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవోలు

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని చినబోగిలి గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మలు నిర్వహించారు. శుక్రవారం నాడు పలు పంచాయతీలలో జరుగుతున్న పెన్షన్ల పంపిణీని పరిశీలించారు. మండలంలో 11వేల136 పెన్షన్లకు సంబంధించి ఆరు కోట్ల 70 లక్షల రూపాయలు సచివాలయ సిబ్బందికి అందజేయడం జరిగిందన్నారు. ఈనెల కొత్తగా విడోలకు వచ్చిన 148 పెన్షన్లను కూడా అందించే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుచ్చిమిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గుచ్చిమిలో గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన సహకార సంఘం అధ్యక్షులు బూరాడ చిరంజీవి, టీడీపీ నాయకులు మరిసిల్ల సంజీవినాయుడు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని కొత్తగా పెన్షన్లు మంజూరైన వారికి వారి చేతుల మీదుగా పెన్షన్లను అందజేశారు.

బూర్జలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బూర్జలో గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితోపాటు టీడీపీ నేతలు కళ్యాణ బలరాం తదితరులు పాల్గొని కొత్తగా పెన్షన్లు మంజూరైన వారికి వారి చేతుల మీదుగా పెన్షన్లను అందజేశారు.

పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని కొర్ర పంచాయితీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొంజి బాబు అన్నారు. మండలంలోని కొర్ర పంచాయితీలో శెట్టిబంద పెదపాడు, గొందివలస, బలియాగూడ, చల్మండ గ్రామాలలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందించాలని కుటుంబ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాసాపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని కాసాపేట గ్రామపంచా యతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కొత్తగా పెన్షన్లు మంజూరైన వారికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు తేలు చంద్రశేఖర్, తెంటు వెంకట అప్పలనాయుడు తదితరులు వారి చేతుల మీదుగా పెన్షన్లను అంద

సంక్షేమం, అభివృద్ధి పాలన అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -ఎటపాక: సంక్షేమం, అభివృద్ధి పాలన అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్య మని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎటపాక పంచాయతీలో శుక్రవారం నాయకులు మువ్వ శ్రీనివాస్ చేతులమీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మువ్వ శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అంతేకాకుండా సీఎం చంద్రబాబు నాయుడు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తారని అన్నారు. నేరుగా ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్న క్రమంలో ప్రతి ఒక్కరి కళ్ళల్లో సంతోషం కనిపిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా చంద్రబాబు నెరవేరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , పంచాయతీ కార్యదర్శి పద్మావతి , మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్ , అశోక్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎటపాకలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాధ్ర -ఎటపాక: ఎటుపాక మండలం గౌరిదేవి పేట నందిగామ మూరుమూరు మూడు గ్రామపంచాయతీలలో భర్తలు చనిపోయి స్పౌజ్ కోటాలో మంజూరైన 13 పెన్షన్లను ఇవ్వడం జరిగినది కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగు తుందనీ 3 వేలు ఉన్న పెన్షన్ను 4000 ఒకేసారి వెయ్యి రూపాయలు చేసి ఇస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని పేరుపేరు నా చెబుతూ వారికి పెన్షన్ పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వర రావు, గౌరీ దేవి పేట సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, ఉపసర్పంచ్ మడకనరసింహారావు ,తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు చిన్న రాము, మల్లెల లక్ష్మణరావు ,చంద్రు రాజా, నందిగామ మాజీ సర్పంచ్ ధర్మానాయక్ ,అరకు పార్లమెంటు కార్యదర్శి పెనుబల్లి సాయిబాబా, నందిగామ గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచ్ నాగమణి, తెలుగుదేశం నాయకులు చల్లకోటి సతీష్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ కొత్తపల్లి రమేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నూతన స్పౌజ్ పెన్షన్ పంపిణీ చేసిన కూటమి నాయకులు

విశాలాంధ్ర-ఎటపాక: ు శుక్రవారం ఎటపాక మండలం తోటపల్లి , త్రిపుర పెంటవీడు గ్రామాల పరిధిలో 12 నూతన స్పౌజ్ పెన్షన్లను కూటమి నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భర్త చనిపోయిన నెలలోనే వారి భార్యకు పెన్షన్లు అందజేసే విధానాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసారని ,.మరలా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసిన విధానాన్ని తిరిగి ప్రారంభింవారన్నారు. ఆ విధానంలో భాగంగా నూతనంగా 12 మందికి పెన్షన్లను ఎటపాక మండల క్లస్టర్ ఇంచార్జ్ వల్లభనేని చందు ,యూనిట్ ఇంచార్జ్ బాచినేని మల్లేశ్వరరావు చేతుల మీదుగా అందజేసారు. ప్రజల సంక్షేమం , రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి పూరేటి వెంకటేశ్వరరావు టిపివీడు గ్రామ పార్టీ అధ్యక్షులు దుద్దుకూరి సతీష్ మరియు తోటపల్లి గ్రామ అధ్యక్షులు నలజాల వెంకటేశ్వరరావు, బూత్ కన్వీనర్ వల్లభనేని రమేష్,కొట్టే బాబు, పంచాయతీ సెక్రెటరీ రాజు దొర పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీనీ పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర-జి మాడుగుల: మండలం పాలమామిడి, పెదలువ్వాసింగి, సచివాల యా లలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో వీరభద్ర రావు, వివో పిఆర్టి. టీ విజయలక్ష్మి, పెదలువ్వాసింగి సచివాలయంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో,అర్హత కలిగిన ఫించన్ దారుణ కి పెన్షన్ అందుతుందో లేదో పరిశీలించారు, పెదలువ్వాసింగి గ్రామంలో అంగన్వాడి కేంద్రం ,రేషన్ డిపో పోలను పరిశీలించి, గ్రామంలో నెలకొన్న పారిశుధ్య వ్యవస్థను పరిశీలించారు. అనంతరం పాలమామిడి గ్రామ సచివాలయంలో పెన్షన్ పంపిణీలో పాల్గొని, పారిశుధ్య పనులనుసమీక్షించి గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

పింఛన్ అందజేసిన జనసేన మండల ప్రధాన కార్యదర్శి గబులంగి

విశాలాంధ్ర-జీకేవీధి: రింతాడ పంచాయతీ-2 పరిధిలో ఏబులం గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా జనసేన మండల ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్,తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఒంద్రుంగి సత్యనారాయణ ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీన సచివాలయం సిబ్బంది నేరుగా పెన్షన్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేయడంతో అవ్వ తాతలు, వితంతు, వికలాంగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కంకిపాటి బాబురావు, తగ్గి రామచంద్రరావు, సాగిన శ్రీరామ్, సచివాలయం సిబ్బంది,పింఛనదారులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ట్యాబులు పంపిణీ చేయాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర -కొయ్యూరు: అంగన్వాడీలకు ఎఫ్ ఆర్ ఎస్ రద్దు సెంటర్ల నిర్వ హణకు ట్యాబులు ఇవ్వాలని. సిఐటియు జిల్లా అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జరిగిన సిఐటియు కొయ్యూరు మండల అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి. అచ్చియమ్మా సభ్యులతో కలసి సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ అంగన్వాడీలకు 26,000 జీతాలు పెంచి ఇవ్వాలని అలాగే మినీ అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడి సెంటర్లు గా మార్పు చేస్తూ జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. జులై 21న రాష్ట్రవ్యాప్తంగా సిడిపిఓ కార్యాలయాలతో పాటు డైరెక్టర్. ప్రిన్సిపల్ సెక్రటరీ లకు వినతి పత్రాలు అందజేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 4వ తేదీన ఫోన్లు తీసుకువెళ్లి సిడిపిఓ లకు తిరిగి ఇచ్చేయాలని అన్నారు. అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ గా ఇవ్వాలని ఎన్నిసార్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని మొత్తుకున్నా కనీసం స్పందన లేదని దీనివల్ల అంగన్వాడీలు చాలా తీవ్రమైనటువంటి మానసికమైన పని ఒత్తిడితో ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో. సిఐటియు మండల కార్యదర్శి వై అప్పల నాయుడు. సూరిబాబు. బొంజు బాబు. అంగన్వాడి సెక్టార్ నాయకులు పాల్గొన్నారు.

జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా నగేష్

విశాలాంధ్ర-దేవీపట్నం : జై ఆంధ్ర జై భారత్ సమాచార హక్కు సంఘం జిల్లా అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు జె.యస్.నగేష్ ను నియమిం చినట్లు రాష్ట్ర అధ్యక్షులు బి.జయప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. జై ఆంధ్రా,జై భారత్ సమాచార హక్కు సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో జరుగుతున్న అవినీతి, అసంఘటిత కార్యక్రమాలపై ప్రశ్నించడం, పేద ప్రజలకు సామాజిక న్యాయంలో జరుగుతున్న అన్యాయం పట్ల జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం నిరంతరం పోరాటం చేయడమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం అధ్యక్షులు జె.యస్. నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ముర్రు పాల తోనే తల్లి బిడ్డ ఆరోగ్యం

ఐసిడిఎస్ సిడిపిఓ అనంతలక్ష్మి

విశాలాంధ్ర-పాచిపెంట : ముర్రు పాల తోనే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని పాచిపెంట ఐసిడిఎస్ సిడిపిఓ బి అనంతలక్ష్మి అన్నారు.ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు ల్లో భాగంగా శుక్రవారం సరేయివలస, గొలుగువలస అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలోపల ముర్రుపాలు, ఇవ్వాలని,,బిడ్డకు మొదటి 6నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించాలి అని అన్నారు. తల్లిపాలు పట్టించడం వలన బిడ్డకు మరియు తల్లికి కలిగే ప్రయోజనాలు గురించి,, తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ముర పాలు పై గర్భిణీలలో అవగాహన పెంచాలని అన్నారు బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.

కొత్త పెన్షన్ పంపిణీతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం

రాష్ట్ర మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్

విశాలాంధ్ర-కొయ్యూరు: రాష్ట్ర కూటమి ప్రభుత్వం నూతన పెన్షన్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లువెరిసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ అన్నారు. మండలంలో కొత్తగా మంజూరైన 116 మందికి పెన్షన్లు కొయ్యూరు సచివాలయం లో అందజేశారు. ఈ సందర్భంగా ఎం వి వి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 7407 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని కొత్తగా మంజూరైన 116 పెన్షన్లతో కలిపి లబ్ధిదారులకు 75 23 కు చేరిందన్నారు. అందరికీ ప్రతి నెల మూడుకోట్ల 15 లక్షల 90 వేల రూపాయలు నగదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల 1వ తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తుందని ఒకటవ తేదీన ఆదివారం అయితే ముందుగానే ఆ పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేస్తుందన్నారు. అలాగే ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ పథ కం తో పాటు అత్యంత కీలకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపథకం కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సర్పంచ్ పీసా కమిటీ చైర్మన్ ముట్టడం వేరేదర బిజెపి నాయకులు మేడిపోయిన చిన్న కార్యదర్శి నాయుడు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఉద్యోగాలు సాధించేవరకు గిరిజనుల పోరు ఆగదు

ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటి, ఆదివాసి నిరుద్యోగ సంఘం

ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర

విశాలాంధ్ర-చింతపల్లి: ఏజెన్సీలో శతశాతం ఉద్యోగాలు సాధించేవరకు గిరిజనుల పోరు ఆగదని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కిల్లో సురేంద్ర అన్నారు. ఏజెన్సీలో ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ సాధన, మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులు మినహాయించాలని, ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1 నుండి 8 తేదీ వరకూ నిర్వహించ తలపెట్టిన జీపు జాత ప్రారంభ సభ చింతపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర, జీపు జాత రథ సారథులు ఎస్, ధర్మాన్న పడాల్, కూడ రాధాకృష్ణ, జి.భాను, సి హెచ్ రావు, ఎస్, సత్యనారాయణ, ఏం,విష్ణుమూర్తి,డి.రాజు,కె. మాధవరావు %శ్రీఖ% నాయకత్వం లో చింతపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ కూడలిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసీ కిల్లోసురేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ ప్రకారం ఆగస్టు 9 తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ, ఉపాద్యాయ నియామక చట్టంపై స్పష్టమైన ప్రకటన చెయ్యాలని, అదే క్రమంలో మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ టీచర్ పోస్టులు మినహాయించాలని, ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలనీ డిమాండ్ చేశారు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేశారని, తక్షణమే ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పీ.బలదేవ్, చింతపల్లి మండల కార్యదర్శి చిరంజీవి, స్పెషల్ డీఎస్సీ సాధన కమిటి జిల్లా సలహా దారులు పీ ప్రసాద రావు, ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటి, నిరుద్యోగ సంఘం నాయకులు, టి.రవి, భవాని, వి.చిన్నతల్లి, జి.రామలింగం, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్. పాంగి ధనుంజయ్. మజ్జి రాం బాబు సహా అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించాలి

గిరిజన, విద్యార్థి, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం: గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మొదటి సంతకం మేరకు గతంలో పనిచేసిన ఆదివాసీ ఆరోగ్యం సిబ్బందిని విధుల్లోకి తీసికో వాలని పలువురు గిరిజన, విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు పార్వతీపురం గిరిజన సామాజిక భవనంలో శుక్రవారం గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అధ్యక్షతన "రౌండ్ టేబుల్ " సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్వతీపురం ఐటిడిఎ నిధులు దారి మళ్ళించారని, ఆ డబ్బులతో వైద్య సిబ్బందిని నియమించవచ్చని తెలిపారు. గిరిజన అని పేరు చెప్పి మంత్రులు, ఉప ముఖ్యమంత్రులైన వారు గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడటానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, కనీసం పరిహారం కూడా ఇవ్వడం లేదన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, వసతిగృహాల్లో సరిపడా వంట, బోధనేతర సిబ్బంది లేక పూర్తి స్థాయిలో "మెనూ" అమలు జరగడం లేదని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా చేయడం లేదన్నారు. గిరిజన విద్యార్థులు మరణిస్తున్నా ప్రభుత్వం, అధికారులు, నిర్లక్ష్యంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "రౌండ్ టేబుల్ " సమావేశంలో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడంగి సాయిబాబు, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్, గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్, ట్రైబల్ రైట్స్ ఫోరం అధ్యక్షులు ఇంటికొప్పల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు వంగల దాలినాయుడు, పిడిఎస్ఓ నాయకులు సోమేశ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు బుజ్జి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు పి. సంగం, పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు శ్రీహరి, ఆదివాసీ సంఘం నాయకులు జగదీష్, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు గణేష్, పకీరు, ప్రజా సంకల్ప వేదిక నాయకులు కృపాకర్, న్యాయవాది వెంకటరమణ పాల్గొన్నారు.

మెప్మా డైరెక్టర్ కు స్వాగతం పలికిన జిల్లా రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా పర్యటనకు విచ్చేసిన మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ కు కలెక్టర్ కార్యాలయం వద్ద పూలకుండీతో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత స్వాగతం పలికారు.

ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల చీకటి రిటైర్మెంట్లకు ముగింపు కావాలి

విశాలాంధ్ర-బెలగాం: 22 ఏళ్ల నిబద్ధత, త్యాగానికి బదులుగా... శూన్యమైన రిటైర్మెంట్-ఒక ఉద్యోగిని కథ కాదు. వేలమంది ఎన్.హెచ్.ఎం సేవకుల వాస్తవ దుస్థితి. ఆంధ్రప్రదేశ్‌లో 2002 నుండి అనేక గ్రామీణ ప్రాంతాల్లో అనారోగ్యాన్ని తగ్గించేందుకు, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు, తల్లీశిశు సంరక్షణ సేవలు అందించేందుకు ఎన్.హెచ్.ఎం సిబ్బంది అంకితభావంతో పని చేస్తూనే ఉన్నారు. కానీ వారిని గుర్తించని విధానాలు, రిటైర్మెంట్ తరువాత ఇవ్వాల్సిన కనీస భద్రతలు లేకపోవడం వలన వీరి జీవితం చీకటిలోకి వెళ్ళిపోతోంది. ఈ విషయాన్ని బలంగా బయటపెడుతున్న ఘట్టం వివరాలు.

బాధితురాలైన ఎన్.హెచ్.ఎం ఉద్యోగి వివరాలు

జి. రమణమ్మ ప్రకాశం జిల్లా బండ్లమూడి పిహెచ్సి వల్లమల్లి సబ్ సెంటర్ లో సెకండ్ ఏఎన్ఎం గా 2002 సం.లో సేవలు ప్రారంభించి, 2025 జూలై 31వ తేదీన రిటైర్మెంట్ అయ్యారు. మొత్తం 22 సంవత్సరాలు రమణమ్మ ప్రభుత్వ వైద్యశాఖలో గ్రామీణ ప్రజల ఆరోగ్య అభివృద్ధికి విశేషంగా సేవలందించారు. ప్రభుత్వ వేతన ఉద్యోగుల కంటే తక్కువ వేతనం, ఏదైనా సమస్య వచ్చినా ఉద్యోగ భద్రత లేకుండా నిస్వార్థంగా పనిచేశారు. అయితే ఆమెకు గ్రాట్యూటీ లేదు, పింఛన్ లేదు, రిటైర్మెంట్ ప్యాకేజీ లేదు, చికిత్సా భద్రత (మెడీకవర్) లేదు, జీవనోపాధి లేకుండా, ఆకస్మికంగా నిరోపాధిగా మిగిలారు. ఇది వ్యక్తిగతం కాదు. వ్యవస్థలో లోపం. రమణమ్మ వేదన అనేది అనేకమంది ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల వాస్తవం. రాష్ట్రవ్యాప్తంగా ఈ చీకటి రిటైర్మెంట్ల వలయం ఎప్పటికీ ముగియదా?

ఇతర ప్రధాన సమస్యలు :

ఎన్.హెచ్.ఎం ఉద్యోగులను తాత్కాలిక సిబ్బందిగా చూపిస్తూ, రెగ్యులరైజేషన్ లేకుండా 20-25 ఏళ్లు పనిచేయిస్తున్న ప్రభుత్వం చాలా మంది ఉద్యోగులకు గత 10 సంవత్సరాలుగా వేతనాల పెరుగుదల లేదు. వృద్ధాప్యంలో కూడా ఉద్యోగ భద్రత లేకుండా, రీడిప్లాయిమెంట్ల పేరుతో దూరప్రాంతాలకు బదిలీలు, ఆరోగ్య కార్యకర్తల కుటుంబ జీవితాలు, పిల్లల చదువులు ప్రభావితమవుతున్నాయి. పదవీ విరమణ అనంతరం కనీస ఆదాయం లేక జీవన పోరాటం చేస్తున్నారు. న్యాయంగా, మానవతా దృక్పథంతో స్పందించాలని ప్రభుత్వాన్ని తక్షణమే ఈ విషయంపై స్పందించాలని డిమాండ్లు చేస్తున్నారు. హెచ్.ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పదవీ విరమణకు గ్రాట్యూటీ, పింఛన్, మెడికల్ బెనిఫిట్స్ వంటి మినిమం రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని, వేతన సవరణలు, సర్వీస్ బందోబస్తు సవరణలు తక్షణమే అమలు చేయాలని, రీడిప్లాయిమెంట్ల విషయంలో మానవతా దృక్పథంతో వయస్సు, ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని, రిటైర్మెంట్ తర్వాత కనీస జీవన భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి పని చేసిన వారికి జీవించే గౌరవం ఇవ్వండని, ఆరోగ్య కార్యకర్తల త్యాగానికి కనీస భద్రత, గౌరవం, న్యాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ మా దయనీయ పరిస్థితిని గంభీరంగా పరిగణించి, ఎన్.హెచ్.ఎం సిబ్బందికి జీవిత భద్రత కల్పించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఉమ్మడి విజయనగరం జిల్లా బాధిత ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల వేదిక నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడిచిన ఈనాటికి డిగ్రీ తరగతులు ప్రారంభం కాకపోవడం అన్యాయమని వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ పావని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ వద్ద నిరవధిక నిరాహార దీక్షలను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ పావని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.అఖిల్, జిల్లా ఉపాధ్యక్షులుఎం.సంధ్య, కె.డేవిడ్, సహాయ కార్యదర్శి ఎ.గంగారావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సురేష్, జీ.సంజీవ్ లకు పూలదండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ డిగ్రీ తర్వాత పై చదువుల కొరకు జిల్లాలో పీజీ కోర్సులు లేవనీ ఇలా డిగ్రీ లేక, పీజీ లేక ఉన్న చదువులకు ఎలా వెళ్లేదని ప్రశ్నించారు. నూతన విద్యా విధానంలో భాగంగా హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సరళమైన మార్పులు తీసుకొచ్చి డిగ్రీ ని రద్దు చేసే ప్రయత్నం చేపడుతుందని, అందులో భాగమే డిగ్రీ అడ్మిషన్లు చేపట్టకపోవడం, సెమిస్టర్ విధానం, సింగిల్ సబ్జెక్ట్ విధానం, ఇంటర్ షిప్ విధానాలను తీసుకొచ్చిందని తెలిపారు. విద్యారంగ విలువలను రద్దు చేసే ఎన్ఈపీ విధానాన్ని ఆనాడు ఎస్ఎఫ్ఐ వ్యతిరేకిస్తూనే ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న బిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నేటి కూటమి ప్రభుత్వం గగ్గోలు పెట్టి, నేడు అదే విధానాలను అనుసరిస్తున్నా యని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ సంఘీభావం తెలుపుతూ జిల్లా ఏర్పడి నాలుగేళ్లు గడుస్తుందని, జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో సుమారుగా 6 వేల మంది విద్యార్థులు ఉన్నారని, వీళ్ళ ఉన్నత చదువుల పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని నిలదీశారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.అనిల్, టి.అఖిల్ మాట్లాడుతూ పార్వతిపురం పాలకొండ, గుమ్మలక్ష్మీపురం కేంద్రాలలో పీజీ సెంట్రల్ ఏర్పాటు చేయాలని, పెండింగులో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, ఆఫ్ లైన్ ద్వారా డిగ్రీ అడ్మిషన్ ప్రారంభించాలని, సింగిల్ మేజర్ సబ్జెక్ట్ స్థానంలో డ్యూయల్ మేజర్ సబ్జెక్ట్ విధానం అమలు చేయాలని,డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి.అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ సింహాచలం, రాజేష్, చంటి మరియు ఇతర కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జియాలజీ అధికారి పై చర్యలు తీసుకోవాలి

జిల్లా క్వారీ యజమానుల డిమాండ్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పెద్దఎత్తున అక్రమార్కులకు పాల్పడుతూ,కోట్లాది రూపాయిల అక్రమాస్తులు సంపాదించిన మరియు గతంలో సస్పెండ్ అయి, క్వారీ యజమానులను వేధింపులకు గురిచేస్తున్న పార్వతీపురం మన్యం జిల్లా డివిజనల్ మైన్స్ & జియాలాజి అధికారి అంబాల శ్రీనివాసరావుపై ఏసీబీ విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని జిల్లా క్వారీ యజమానులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబాల శ్రీనివాసరావు అను వారు ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా డివిజనల్ మైన్స్ & జియాలాజి అధికారిగా పనిచేస్తున్నారు. ఇతను ఇక్కడ ఉద్యోగంలో చేరినప్పటి నుండి మా ప్రాంతంలోని క్వారీ యజమానులను బెదిరించి పెద్దఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతు న్నారన్నారు. గతంలో సదరు అంబాల శ్రీనివాసరావు రాజమండ్రి పనిచేస్తున్నాప్పుడూ ఇసుక విషయంలో 5కోట్ల రూపాయిల కుంభ కోణం చేయడంతో ప్రభుత్వం వీరిని 4సంవ త్సరాలు పాటు సస్పెండ్ చేసింది.అంతేకాకుండా వీరు ఎక్కడ పనిచేసినా ఆ ప్రాంతంలోని క్వారీ యాజమానులను బెదిరించి లెక్కకు మించిన అక్రమస్థులు కూడబెట్టారన్నారు.అంతేకాకుండా నేటికీ సదరు అంబాల శ్రీనివాసరావు కొంతమంది వైకాపా పెద్ద నాయకులతో కుమ్మకై మా క్వారీ యజమానులపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారన్నారు. దీనితోపాటు ఈ అధికారి తన ప్రామోషన్స్ కోసం సర్వీస్ రికార్డును ఫోర్జరీ చేసి కొత్త సర్వీస్ రికార్డును తయారుచేసి విషయం సదరు శాఖలోని అధికారులకు తెలుసినా ఇతని పై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అంతేకాకుండా క్వారీ యజమానులను బెదిరించి డబ్బులు వసూళ్ళ చేసి పార్వతీపురంలోని మైన్స్ కార్యాలయంను మరియు తన నివాసంలో ఫర్నిచర్ ను, ఏసీ లను కొన్నారన్నారు.ఇతను తన కార్యాలయంలో అసలు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు సరికదా ఇద్దరు ప్రైవేటు దళారులను పెట్టుకొని వారితోనే డబ్బులు వసూళ్ళ చేస్తున్నారన్నారు.కోట్లాది రూపాయిల అక్రమాస్తులు సంపాదించి గతంలో సస్పెండ్ అయి, క్వారీ యజమానులను వేధింపులకు గురిచేస్తున్న పార్వతీపురం మన్యం జిల్లా డివిజనల్ మైన్స్ %ఆ% జియాలాజి అధికారి అంబాల శ్రీనివాసరావుపై ఏసీబీ విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఒకే గ్రామంలో ముగ్గురు..

పలు గ్రామాల్లో ప్రభుత్వ కానిస్టేబుల్ కొలువులు

విశాలాంధ్ర-కొమరాడ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాల్లో మండలంలో పలువురు కానిస్టేబుల్ ఉద్యోగులకు కొలువుతీరారు. శుక్రవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో కొమరాడ మండలం మార్కొండపుట్టి యువత సత్తా చాటారు.గ్రామానికి చెందిన బొంగు మణికంఠ, పెనుగంటి గణేశ్, బోనెల గణేశ్ ఏపీఎస్పీకొలువులు సాధించారు. ఒకే గ్రామంలో ముగ్గురు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడంపై కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. బంధువులు, గ్రామస్థులు అభినందనలుతెలిపారు. కల్లికోట గ్రామంలో తెలగావు వెంకటరమణ, గుమడ గ్రామంలో పిట్ట సాయి, మాదలింగి, తోడుము గ్రామాల్లో కూడా ఒక్కొక్కరు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి అర్హత సాధించారు. అలా సాధించిన యువతకు గ్రామస్తులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలుపుతున్నారు. గ్రామంలోని యువత వీరిని ఆదర్శంగా తీసుకొని మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

కానిస్టేబుల్ పోస్ట్ కు అర్హత సాధించిన మైథిలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన ముంజపూ లక్ష్మణరావు కుమార్తె మైథిలి కుమారి కానిస్టేబుల్ పోస్ట్‌కు అర్హత సాధించింది .ఇటీవల ఆంధ్రప్రదేశ్రాష్ట్రం విడుదల చేసిన కానిస్టేబుల్ పోస్ట్ కి అర్హత మైథిలి కుమారి సాధించిన విజయానికి రాజపేటకాలనీ గ్రామస్తులు కుమారిని సాలు వతో సత్కరించి, పలువురు అభినందనలు తెలియ చేశారు.

తొలి ప్రయత్నంలోనే కానిస్టేబుల్ గా ఎంపిక

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలోని బందలుప్పి గ్రామానికి చెందిన దాసరి చైతన్య తన తొలి ప్రయత్నంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సివిల్ కానిస్టేబుల్ కు ఎంపిక అయ్యాడు. రైతు వారి కుటుంబంలో జన్మించి పదవ తరగతి వరకు గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి, దాతల సహకారంతో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసుకున్న చైతన్య పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికై జరిగిన పరీక్షల్లో 145 మార్కులు సాధించడం ఎంతో హర్షించదగ్గ విషయమని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చైతన్య తల్లిదండ్రులు పోలి నాయుడు, పద్మ వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతుగా విధుల నిర్వహిస్తానని చిత్తశుద్ధిగా ముందుకు సాగుతానని తన స్నేహితులకు గ్రామానికి మంచి పేరు తీసుకొస్తానని అన్నారు.

ఒకే గ్రామంలో ఆరుగురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు

విశాలాంధ్ర-బలిజిపేట: మండలంలోని గళావిల్లి గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. వివరాల్లోకి వెళితే బలిజిపేట మండలం గలా వల్లి గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు సివిల్,ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా ఎంపికై తమ సత్తా చాటారు. గ్రామానికి చెందిన ఆలు బిల్లు తేజ సివిల్ కానిస్టేబుల్, ఆర్ మాధవ నాయుడు ఏపీఎస్పీ చిత్తూరు వి రాంబాబు ఏపీఎస్పీ ఎచ్చెర్ల కే సాయి ఏపీఎస్పీ ఎచ్చెర్ల,ఎల్ వినయ్ ఏపీఎస్పీ ఎచ్చెర్ల,ఎల్ వెంకట సాయి ఏపీఎస్పీ రాజమండ్రి,కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. ఒకే గ్రామము నుంచి ఆరుగురు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నారాయణపురం గ్రామంలో ఇద్దరు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మామిడి ఆదర్శ్ కుమార్ ఏపీఎస్పీ కుందేటి గణేష్ ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా ఎంపిక అయ్యారు. గంగాడకు చెందిన అంబటి ఈశ్వరరావు ఏపీఎస్పి శ్రీకాకుళం వడ్డాది హరికృష్ణ సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. అలాగే నూకల వాడకు చెందిన కొండ్రు గంగరాజు ఏపీఎస్పీ శ్రీకాకుళం, అరసాడు నుండి మరడా%ఖు వవ%శ్వరరావు ఏపీఎస్పీ శ్రీకాకుళం చిలకలపల్లి పసుమర్తి సాయి వంశీ ఏపీఎస్పీ శ్రీకాకుళం కానిస్టేబుల్ కి ఎంపికయ్యారు. వంతరం నుండి జామి గౌరీ శంకరు ఏపీఎస్పీ శ్రీకాకుళం నాగ%శ్రీశ్రీఖ% పైడిరాజు సివిల్ కానిస్టేబుల్ కి ఎంపికయ్యారు. వలగర గ్రామం నుండి క%తీతీఱ% నవీన్ సివిల్ కానిస్టేబుల్ కి ఎంపికయ్యాడు. అలాగే వను%ఎబ%వలస నుంచి బారు భాస్కరరావు సివిల్ కానిస్టేబులు రంగుమూడు శేషగిరి ఏపీఎస్పీ కానిస్టేబుల్ కి ఎంపికయ్యారు. శివరాంపురం గ్రామానికి చెందిన గోధ కిషోర్ ఏపీఎస్పీ కానిస్టేబుల్ కి ఎంపికయ్యారు.

కానిస్టేబుళ్లగా ముగ్గురు యువకులు ఎంపిక

విశాలాంధ్ర-జియ్యమ్మ వలస : శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో మండలానికి చెందిన ముగ్గురు యువకులు ఎంపికయ్యారు. ఈ సంవత్సరం జూన్ నెలలో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలలో మండలంలో గల పెదబుడ్డిడి గ్రామానికి చెందిన రేవల్ల శంకరరావు తండ్రి శ్రీరాములు నాయుడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ తండ్రి అనారోగ్యంతో ఉన్న సమయంలో శుక్రవారం విడుదలైన పరీక్ష ఫలితాలలో రాజమండ్రి బెటాలియన్ లో ఎంపికైనట్లు ఫలితాలు రావడంతో గ్రామంలో ఆయనకు అభినందనలుతెలియజేసారు అలాగే గౌరమ్మపేట పంచాయతీ వెంకటరాజపురం వెంకటరాజపురం గ్రామానికి చెందిన పాలితేరు రవితేజ కుమార్ ఎంపిక పట్ల అక్షరా పబ్లిక్ స్కూల్ చైర్మన్ పాలతేరు సంతోష్ కుమార్ ఇచ్చిన తర్ఫీదుతో ఆయన దిశా నిర్దేశంతో అన్నయ్య వద్ద మెళకువలు నేర్చుకొని ఈ విజయం సాధించినందుకు తల్లి వరలక్ష్మి ఆనందం వ్యక్తం చేసింది. లోతువాని వలస గ్రామానికి చెందిన కందుల విజయ్ కుమార్ విజయనగరం జిల్లా సివిల్ పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడం తో కందులు వీరన్న ఆనందం వ్యక్తపరిచారు.

చినమేరంగి సి హెచ్ సి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-జియ్యమ్మ వలస : మండలంలో గల చినమేరంగిలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్నిజిల్లా ఆసుపత్రులసమన్వయ కర్త (డిసిహెచ్ఎస్) గొర్లి నాగభూషణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.శుక్రవారం అయన మాజీమంత్రివర్యులు శత్రుచర్ల విజయరామరాజును అయన స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలసిన అయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు తరువాత సిహెచ్ కి వెల్లి ఆయన ఆకస్మిక తనిఖీ ప్రారంభించి వైద్యాధికారులు డాక్టర్ ఆర్.ఆర్.కె చైతన్య డాక్టర్ చంద్ర వర్మ డాక్టర్ రమ్యలతో ఆసుపత్రి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు తర్వాత ఆయన 19 వార్డులో గల రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును వారిని అడిగి తెలుసుకున్న అనంతరం గురువారం ఆసుపత్రిలో సిజేరియన్ డెలివరీ అయిన బీ హేమలత అనే మహిళ వద్దకు వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు తర్వాత ఆసుపత్రిలో ప్రతివార్డు పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలో అందుతున్న తీరు చాలా బాగుందని వైద్యులు పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యాధికారులను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ ఎం రాజేశ్వరి స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

15 లీటర్ల నాటుసారా తో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని మొండెంఖల్ లో దాడులు నిర్వహించి 15 లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు నీలకంఠాపురం ఎస్సై నీలకంఠరావు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొండెంఖల్ గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్న సమయంలో నాటుసారా అమ్ముతుండగా పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశామని అలాగే కొత్త వ్యక్తులు రాకపోకలు గూర్చి గ్రామస్తులు దగ్గర వివరాలు సేకరించి ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలు రహదారి భద్రత నియమాలు పై పలు సూచనలు సలహాలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై ఫిర్యాదు చేయండి..



విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ నగర పంచాయతీ పరిధి 20 వార్డులలో ఉన్నటువంటి వీధులలో సమస్యలు ఉత్పన్నమైతే నేరుగా నగర పంచాయతీ ఆఫీసుకు వచ్చి ఫిర్యాదు చేయవలసిందిగా పట్టణ ప్రజలకు నగర పంచాయతీ కమిషనర్ ఎస్ జె వి రతన్ రాజు పేర్కొన్నారు శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణపై,త్రాగునీటి, సమస్య,వీధిలైట్ల,బోర్లు మరమ్మత్తులు, కాలువాల నిర్వహణపై ఇతర ఏమైనా లోపాలు ఉన్నట్లయితే ఫిర్యాదు ల పుస్తకములో నమోదు చేసుకోవాలని ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా వారి ఫోన్ నెంబరు కూడా నమోదు చేయాలని కోరారు,నగర పంచాయతీ పరంగా అసిస్టెంట్ ఇంజనీర్ వారి సెల్ నెంబరు 9032439484 నెంబర్ కి సంప్రదించవలెనని వెల్లడించారు.

మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన వైస్ ఎంపీపీ చప్పగడ్డ ఆనందరావు



విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధి చిన్న జడమూరు గ్రామంలో వెన్ను నొప్పితో బాధపడుతున్న మాజీ జెడ్పిటిసి మామిడి చంద్రరావును జీకే వీధి వైస్ ఎంపీపీ చొప్పగెడ్డ ఆనందరావు పరామర్శించారు. అలాగే ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకుని ఆయన్ని ధైర్యంనిచ్చారు. పరామర్శించిన వారిలో కంకిపాటి శ్రీరాములు లోత దేవుడు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ కు 81 అర్జీలు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: వినతుల పరిష్కారానికి అధికారుల చొరవ చూపాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులు వెల్లువెత్తాయి. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డిఆర్ఓ కె.పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన తాగునీటి, రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, అటవీ హక్కు పత్రాలు, రోడ్డు విస్తర్ణలో దుకాణాలు నష్టపోయి దుకాణాలకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయింపుపై ఫిర్యాదులు అర్జీదారుల నుండి 81 వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని, తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు.

సరస్వతీ విద్యానికేతన్ లో సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ

విశాలాంధ్ర-కురుపాం: స్థానిక సరస్వతీ విద్యానికేతన్ పాఠశాల లో విద్యార్థులు కు నేటి నుండి సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ ఇవ్వనున్నామని ప్రిన్సిపాల్ కె.శ్రీరామ మూర్తి నాయుడు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న అసాంఘిక దాడులు ను తిప్పి కొట్టేందుకు స్వయంగా చిన్న తనం నుంచి మెళకువలు నేర్చుకోవాల్సిన ఆవస్యకత ఉందని అన్నారు. విద్యార్థులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

మండల విద్యాశాఖాధికారి బాబూరావు

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలం గెమ్మెలి పంచాయతీ మద్దులబంద ఎంపీపీ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాలపై ఆరా తీశారు. విద్యార్థులతో చదివించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-వి. ఆర్. పురం: వడ్డిగూడెం గ్రామం లో ఇటీవల మరణించిన కోట్ల రామలక్ష్మణరావు కుటుంబానికి వడ్డీ కుల బంధువులు తరుపున రూపాయలు 14500/లు ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

మన్యంలో ప్రైవేట్ క్లినిక్ లలో తనిఖీలు

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రైవేట్ క్లినిక్లులు నిర్వహణపై డిప్యూటీ తాసిల్దార్ మల్లేశ్వరరావు, కుశిమి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివశంకర్, సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ప్రైవేట్ క్లినిక్ నిర్వహించేవారు లైసెన్స్ సర్టిఫికెట్లు సక్రమంగా ఉన్నాయా లేనిదన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లినిక్ కి వచ్చే రోగులను వైద్య పరిక్షలు పేరుతో దోపిడీ చేయరాదని ఆదేశించడం జరిగింది అన్నారు. మండలంలో ఐదు ప్రైవేట్ క్లినిక్ లును తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ...

ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు

తల్లి పాలు బిడ్డకు సంజీవని : డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-బెలగాం: బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లి పాలు తప్పనిసరి అని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహన్ రావు పేర్కొన్నారు. తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామంలో శుక్రవారం బాలింతలు, గర్భిణీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన తల్లి పాలు ప్రాముఖ్యతపై పలు సూచనలు చేశారు. బిడ్డ పుట్టిన గంట లోపే తల్లిపాలు తప్పనిసరిగా త్రాగించాలని, తల్లి ముర్రు పాలు బిడ్డకు మొదటి సహజ టీకా అని తెలిపారు. ఇందులో ఉండే ప్రోటీన్లు, ఫ్యాటీ యాసిడ్స్, లాక్టోజ్, విటమిన్లు, ఇమ్యూనోగ్లోబ్యులిన్స్ బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు, రోగనిరోధక వవస్థ బలపడటానికి తోడ్పడతా యన్నారు. వ్యాధుల నుండి రక్షణ కలిగిస్తాయన్నారు. అనంతరం తల్లి,బిడ్డ ఆరోగ్య వివరాలపై తెలుసుకొని అక్కడ నిర్వహించిన సంచార చికిత్సా వైద్య తనిఖీల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డెమో సన్యాసిరావు, సూపర్వైజర్లు శ్రీరాములు నాయుడు, నాగమ్మ, వైద్య అంగన్వాడీ మరియు 104 సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు సంజీవని డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-బలిజిపేట : బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లి పాలు తప్పనిసరి అని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యం పదిలం బలిజిపేట గంగాడ అరసాడ గ్రామాలలో సి డి పి ఓ మేడం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ సులేఖ టాటా ట్రస్ట్ పి జగన్మోహన్ అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు బాలింతలు, గర్భిణీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన తల్లి పాలు ప్రాముఖ్యతపై పలు సూచనలు చేశారు. ఈ నెల 1 నుండి 7 వ తారీఖు వరకు వివిధ శాఖల సమన్వ యంతో అవగాహన కార్యక్రమా లు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.అనంతరం తల్లి,బిడ్డ ఆరోగ్య వివరాలపై తెలుసుకొని అక్కడ నిర్వహించిన సంచార చికిత్సా వైద్య తనిఖీల వివరాలపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డెమో సన్యాసిరావు,సూపర్వైజర్స్ శ్రీరాములు నాయుడు,నాగమ్మ,వైద్య అంగన్వాడీ మరియు 104 సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీని డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలోని డోకి శీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య శాఖ డిప్యూటీ డిఎంహెచ్ఓ పద్మావతి ఆకస్మికంగా సందర్శించారు. గిరిజన సంక్షేమ వసతి గృహ విద్యార్థులు జ్వరాల బారిన పడి మంచాలకు పరిమితం కావడంతో పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించి శుక్రవారం పీహెచ్సీని సందర్శించి విద్యార్థులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఎంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు, వారిలో ఎంతమంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఎవరికైనా మలేరియా లక్షణాలు గుర్తించారా...? అన్నదానిపై క్షేత్రస్థాయిల వైద్య అధికారికి అడిగే వివరాలు తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వసతి గృహాన్ని సందర్శించాలని విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించి సరైన మందులు ఇవ్వాలన్నారు. అనారోగ్యంతో వైద్యం కోసం వస్తున్న వారితో సక్రమంగా ప్రవర్తించాలని ముఖ్యంగా తల్లిదండ్రులకు దూరంగా ఉండి చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ప్రేమ పంచాలని ఆదేశించారు. జ్వర లక్షణాలు గుర్తిస్తే నిర్లక్ష్యం చేయకుండా మెరుగైన వైద్యం అందించాలని విషయాన్ని సంబంధిత వసతి గృహ అధికారులు కూడా సూచించాలని అన్నారు. రక్త నమూనాలు సేకరించి, పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఓపి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, అనారోగ్యంతో ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు.

తల్లి పాలు బిడ్డకు సంజీవని : డాక్టర్ రాజ్యాలక్ష్మీ

విశాలాంధ్ర-బలిజిపేట: బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లి పాలు తప్పనిసరి అని సిడిపిఓ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా తల్లి పాలు పిల్లలకు ఆరోగ్యం పదిలం బలిజిపేట గంగాడ అరసాడ గ్రామాలలో సి డి పి ఓ మేడం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ బాలింతలు,గర్భిణీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన తల్లి పాలు ప్రాముఖ్యతపై పలు సూచనలు చేశారు. బిడ్డ పుట్టిన గంట లోపే తల్లిపాలు తప్పనిసరిగా త్రాగించాలని,తల్లి ముర్రు పాలు బిడ్డ కు మొదటి సహజ టీకా అని తెలిపారు.ఇందులో ఉండే ప్రోటీన్లు,ఫ్యాటీ యాసిడ్స్, లాక్టోజ్,విటమిన్లు, ఇమ్యూనోగ్లోబ్యులిన్స్ బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు,రోగనిరోధక వవస్థ బలపడటానికి తోడ్పడతాయన్నారు. తల్లిపాల ప్రత్యామ్నాయ ప్రచార మాధ్యమాలకు ఆకర్షితులు కావద్దని ఇవి పిల్లల పోషకాహార నియమాలను ప్రభావితం చేస్తాయన్నారు.ఈ నెల 1 నుండి 7 వ తారీఖు వరకు వివిధ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.అనంతరం తల్లి,బిడ్డ ఆరోగ్య వివరాలపై తెలుసుకొని అక్కడ నిర్వహించిన సంచార చికిత్సా వైద్య తనిఖీల వివరాలపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ టాటా ట్రస్ట్ వి జగన్మోహన్ అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ..

కూటమి ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టవా ?

పాడేరు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి.

విశాలాంధ్ర-చింతపల్లి :-కూటమి ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టవా అని పాడేరు మాజీ శాసన సభ్యురాలు, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఇటీవల మన్య ప్రాంతంలో విస్తారంగా కురిసిన వర్షాల కారణంగా లోతుగెడ్డ వంతెన దగ్గర నుంచి బలపం వెళ్లే ప్రధాన రహదారి మూలకొత్తూరు వరకు గతుకుల మయమై అధ్వాన్నంగా మారిన నేపథ్యంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూడాలనే లక్ష్యంతో మావోయిస్టు వారోత్సవాలను సైతం లెక్కచేయకుండా శుక్రవారం ఆమె లోతుగెడ్డ వంతెన వద్దకు చేరుకున్నారు. వంతెన సమీపంలోనూ ప్రధాన రహదారి గతుకులమయం కావడమే గాక, గుంతలలో వర్షపు నీరు నిలిచి వాహనాలు తిరిగేందుకు కూడా ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితిని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆ మార్గం గుండా ప్రయాణించే గిరిజనులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. గర్భిణీలు, రోగులు ఆ రహదారి గుండా సమీప ఆసుపత్రులకు వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందులను, గర్భిణి, బాలింతలు, ద్విచక్ర వాహనదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారుల కల్పనకై గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం మన్య ప్రాంతంలో రహదారుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. లోతుగెడ్డ వంతెన నుంచి ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతమైన బలపం పంచాయితీకి వెళ్లేందుకు గల అధ్వాన్నంగా మారిన ప్రధాన రహదారి పరిస్థితిని, గుంతల మయమైన రహదారిలో గుంతలను కూడా ఈ ప్రభుత్వం పూడ్చలేదన్నారు. దీనివలన ఈ మధ్య కురిసిన వర్షాలకు ఆ మార్గంలో ప్రయాణం చేసేందుకు వీలులేని విధంగా రహదారి తయారైందన్నారు. ఈ మార్గం గుండా సుమారు 100కు పైగా గిరి గ్రామాలు ఆధారపడి ఉన్నాయని, రహదారి అద్వాన్నంగా మారడంతో ఆ ప్రాంతీయులంతా రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి రహదారి నిర్మాణానికి కృషి చేయాలని, లేని పక్షంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఈ ప్రాంత ప్రజలతో కలిసి ధర్నా చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, బలపం సర్పంచ్ రమేష్ నాయుడు, ఎంపీటీసీలు తాంబేలీ మోహన్ రావు, గెమ్మెలి సోనీ, తాజంగి ఉపసర్పంచ్ రవి, వైకాపా నాయకులు బచ్చల బాబురావు, గెమ్మెలి రమణ, పసుపులేటి యోసేపు, శ్రీరాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించాలి

ఎమ్మెల్యే కు అంగన్వాడీల వినతి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాష్ట్ర ప్రభుత్వం సాధికార సర్వేలో అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వలన అతి తక్కువ వేతనాలు కలిగిన కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని,తక్షణమే సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగుల అనే పదాన్ని తొలగించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని అంగన్వాడిలు, సిఐటియు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి వినతిపత్రం అందించారు.శుక్రవారం రాజవొమ్మంగి వచ్చిన ఎమ్మెల్యేను అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కె వెంకటలక్ష్మి,సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు,పలువురు అంగన్వాడీ యూనియన్ నాయకులు కలసి పలుసమస్యలు వివరించారు.సాధికార సర్వేలో అంగన్వాడి మినీ వర్కర్లను,హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన దాన్ని తొలగించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలుకు కృషిచేయాలన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో రూ 10వేలు లోపు ఆదాయం వచ్చే వారికి అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని చెప్పూనే రూ 7వేలు వేతనాలు వస్తున్న మినీ వర్కర్లకు,హెల్పర్లకు మాత్రం సంక్షేమ పథకాలు వర్తింపక చే య క పో వ డ ం అన్యాయమన్నారు,ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేసినందున ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే బెనిఫిట్స్ ఇవ్వాలని,లేదా ప్రభుత్వ ఉద్యోగులు అనే పదం సాధికారత సర్వేలో తొలగించి అంగన్వాడి కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు,మిరియాల శిరీషదేవి మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెలతానని,అవసరమైతే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా ఈ విషయాన్ని ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి సర్పంచ్ జి.రమణి,అంగన్వాడి యూనియన్ నాయకులు సిహెచ్ కుమారి, సత్యవతి,సుందరమ్మ, రత్నం,రాజేశ్వరి, వీరయ్యమ్మ,లక్ష్మీ, పార్వతి,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్దే టీడీపీ లక్ష్యం

విశాలాంధ్ర-ఎటపాక: రాష్ట్ర అభివృద్దే టీడీపీ లక్ష్యమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఏపీ లోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్పౌజ్ పించన్ల పంపిణీ భర్త పెన్షన్ పొందుతూ చనిపోతే వ్యక్తి భార్య కు 4000 రూపాయలు అందజేశారు .,గత వైసిపి ప్రభుత్వం 2019 నుండి పెండింగ్ లో ఉంచిన స్పౌజ్ పెన్షన్లన్నీ కూటమి ప్రభుత్వం ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భారతప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్నారన్నారు,అలాగే సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన లిఅన్నదాత సుఖీభవ పథకం ఆగస్టు నెలలో 2 వ తేదీన 44 లక్షల మంది రైతుల ఖాతాలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 2000 రూపాయల తో పాటు 7000 రూపాయలు ను జమ చేయడం జరుగుతుందని , ఆగస్టు 15 లినుండి మహిళలకు ఫ్రీ బస్ స్త్రీ శక్తి పథకం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ వైసిపి వారు మేము చేసే సంక్షేమాన్ని ఇప్పటికైనా గ్రహించి విమర్శలు మానుకుంటే మంచిదని అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా అంతే ముఖ్యమని, లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని లోటు పూడ్చుకుంటూ పారిశ్రామికవేత్తలతో మీటింగ్ లు జరుపుతూ పెట్టుబడులు తెస్తూ దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా నిలుపుతారని నమ్మకం ఉందని మండల అధ్యక్షులు పుట్టి రమేష్ తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు నాయకులు కిలారి వెంకటేశ్వరరావు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరసా భద్రమ్మ జిల్లా తెలుగు యువత నాయకులు నలజల శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, యూనిట్ ఇన్చార్జి ఏలూరు వెంకన్న తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సెక్రటరీ గో0డెల నరేష్, గ్రామ సచివాలయం సెక్రటరీ, వీఆర్వో మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమ వసతి గృహ పాఠశాలలలో విద్యార్థులకు సదుపాయాలు కల్పించండి

వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-చింతపల్లి : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థుల నిష్పత్తిని బట్టి సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉందని పాడేరు శాసనసభ్యురాలు, వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలో పర్యటించిన ఆమె స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, గొందిపాకల ఎంపీటీసీ సభ్యుడు తాంబేలి మోహన్ రావు లతో కలిసి వంగసార ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నిష్పత్తికి తగిన విధంగా సదుపాయాలు లేకపోవడం పై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరుగు దొడ్లు, నీటి కుండీ ల తీరు ను పరిశీలించిన ఆమె ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లించాలని, నీటి కుండీ లను ప్రతిరోజూ శుభ్ర పరచి మంచి నీటిని పట్టాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పసుపులేటి యోసేపు, శ్రీరాములు, గోపాల్, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూనేరు చెక్ పోస్ట్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు

విశాలాంధ్ర-కొమరాడ: మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కునేరు చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా కేంద్ర పారా మిలటరీ బలగాలు సహాయంతో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం ఈ సందర్భంగా ఎస్సై కే నీలకంఠం మాట్లాడుతూ. జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం పురుష నుండి వచ్చిన వాహనాలు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నామని ఒరిస్సా నుండి ఎటువంటి మత్తు పదార్థాలు అక్రమంగా వాహనాల్లో తరలిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పు అని చెక్ పోస్ట్ వద్ద నియంత్రం మూడో కన్ను పర్యవేక్షణ జరుగుతుంది ఆయన అన్నారు ఈ తనిఖీలు కేంద్ర పారా మిలిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్‌ను ఏర్పాటు చేయాలని ఆందోళన

విశాలాంధ్ర - సీలేరు: టీచర్ లేక నేటి వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూతపడి ఉందని జీకేవీధి మండలం కొమ్ములవాడ గ్రామంలో తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉంది. ఇక్కడ 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉంది. గత విద్యా సంవత్సరం ఇద్దరు ఉపాధ్యాయులచే ఈ పాఠశాల నడిచింది. సుమారు 40 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇటీవల ఉపాధ్యాయులు బదిలీ కావడంతో ఇక్కడ ఎవరిని నియమించకపోవడంతో నేటి వరకు పాఠశాల మూతపడి ఉంది. దీంతో తమ విద్యార్థులు భవిష్యత్తు అంధకారంలో ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు కొమ్ములవాడ పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు వెంటనే ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను తెరిపించాలని ఆందోళనకు దిగారు. పాఠశాలను తెరిపించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖను హెచ్చరించారు.

రైతులు పై పగ పట్టిన వరుణుడు

మే నెలను తలపిస్తున్న ఎండలు -ఆందోళనలో అన్నదాత

విశాలాంధ్ర -పాచిపెంట: ప్రకృతి రైతు పాలిట శాపంగామారింది. జూలై నెలలో విస్తారంగా కురవాల్సిన వర్షాలు అడపాదడ తప్పిస్తే వర్షాలు లేవు .దీంతో రైతులు వెన్నులో వణుకు పుడుతుంది. మే నెలలో తలపించే విధంగా ఎండలు మండిపోతున్నాయి . ఎండలతోపాటు వీస్తున్న గాలులకు ఆరుతడి పంటలైన పత్తి మొక్కజొన్న తో పాటు ఈనెలలో వేసిన వరి నారు మడులు ఎండిపోతున్నాయి . జూలై నెల చివర వారం నుండి నాట్లు పడాల్సినప్పటికీ ఈ ఏడాది ఆ పరిస్థితి కాన రావడం లేదు .అయితే అతివృష్టి కాకపోతే అనావృష్టి తో రైతులు సతమతమవుతున్నారు. ఈ ఏడాది మండలంలో విస్తారంగా వరుణ దేవుని కరుణపై వేసిన మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .మునిపెన్నడూ లేని విధంగా జూలై నెల లో మే నెలను తలపించే విధంగా ఎండలు కాయడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చాలామంది రైతులు వరి పంటకు సంబంధించిన ఆకుమడులను నీళ్లతో తడుపుతూ వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. మరో వారం రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే ఈ ఏడాది వరి నాట్లు పడడం కష్టమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ట్రైబల్ వెల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

విశాలాంధ్ర -పాచిపెంట : మండలంలో గల పి.కోనవలస ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల మరియు పాఠశాలను మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా సంబంధిత ప్రిన్సిపాల్ మరియు పాఠశాల అధ్యాపకులతో సమావేశమై పాఠశాల పరిస్థితులపై అధ్యయనం చేశారు అలాగే వంట సామగ్రిని వంటలను పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వితంతువులకు పింఛన్లు సచివాలయం వద్ద పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వి జె పాత్రో తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. APTWRS(B) స్కూల్ మరియు APTWRJC (B) కాలేజ్, GBCBH, పాచిపెంట ను గౌరవ మండల ప్రత్యేకాధికారి శ్రీ రాధాకృష్ణ గారు సందర్శించారు.

మరిపివలసలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సూరంపేట,మరిపివలస, చిన్న రాయుడుపేట గ్రామాల్లో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను టీడీపీ నేతలు కె ఎస్ ఆర్, బొంగు సురేష్,జక్కు పకీరు నాయుడు, మర్రాపు సత్యనారాయణ, పోల శ్రీనివాసరావు, తాన్నసత్యనారాయణ గుప్తా, యోగేశ్వరరావు తదితరులతో పాటు సచివాలయ కార్యదర్శి మురళి సిబ్బందది పెన్షన్లను అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొత్త పెన్షన్లు పంపిణీ చేసినట్లు నాయకులు తెలిపారు..

ప్రధమ చికిత్స కేంద్రాలు తనిఖీలు...

తాసిల్దార్ రాధాకృష్ణమూర్తి...

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ పట్టణములో ఉన్నటువంటి ప్రైవేటు క్లినిక్స్ కేంద్రాలను శుక్రవారం తాసిల్దార్ రాధాకృష్ణమూర్తి మరియు వైద్య అధికారి శివశంకర్ పోలీసులతో కలిసి తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు క్లినిక్స్ నిర్వహిస్తున్న వారు లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని అర్హత గల వైద్యులు వైద్య సేవలు అందించాలని సూచించారు,ఏ విధమైనటువంటి అర్హత లేనివారు ప్రైవేటు క్లినిక్స్ నడిపిన యెడల కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీలలో విఆర్వో బంకి రాజా సిబ్బంది ఉన్నారు.

గుచ్చిమిలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ

మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసిపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావుసారథ్యంలో మండలంలోని గుచ్చిమి గ్రామంలో శుక్రవారం సాయంత్రం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మర్రాపు శ్రీదేవి, సీనియర్ నాయకులు ధనుంజయనాయుడుల అధ్యక్షతన ఇంటింటికి వంచన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుపుకుని వారికి కూటమి ప్రభుత్వం 14నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అందాయా లేదా అని అడిగారు. అనంతరం గ్రామంలో ప్రజల సమీక్షల్లో నిర్వహించిన సమావేశంలో జోగారావు మాట్లాడుతూ ఈకూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ఇంటింటికి వంచన చేసిందని, 143 మోసపూరిత హామీలతో గెలిచిన అంతరం హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ గత 14 నెలలుగా హామీలు అమలు చేయకుండా ప్రజలను వంచించిందని అని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, స్థానిక సర్పంచ్ మర్రాపు ధనుంజయ్, ఎంపిటిసీ చల్లారపు జగదీష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బుడితి గౌరీ నాయుడు, రాష్ట్ర అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శులు నడిమింటి రామకృష్ణ, జిల్లా పార్టీ కార్యదర్శులు బంకురి శంకరరావు, పోల ఈశ్వరనారాయణ వివిధ గ్రామాల సర్పంచ్లు బొన్నాడ తిరుపతిరావు, బుడితి శ్రీనివాసరావు, యాళ్ళ వెంకట నాయుడు, బల్ల జగన్నాథం, కురమాన శ్రీనివాసరావు, పెంట శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు అక్కపోలు సింహాచలం నాయుడు, బురిడి సూర్యనారాయణ, యాళ్ల వెంకటరమణ, ఏగిరెడ్డి శ్రీనివాసరావు, సురగాల కిరణ్, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆర్ని, పెంట సూర్యనారాయణ, మండల పార్టీ ప్రజా ప్రతినిధులు మువ్వ మన్మధరావు, ఏగిరెడ్డి గోపాల్ నాయుడు, రెడ్డి అప్పల నాయుడు, మడక ప్రభాకర నాయుడు, యాళ్ళ దామోదర్ నాయుడు, పోల బలరాం నాయుడు, మండల యువజన అధ్యక్షులు దాసరి కిషోర్, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మండల ప్రధాన కార్యదర్శిగా వంతల చంటిబాబు ఎన్నిక

అధిష్టానానికి చంటిబాబు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-జికె వీధి : జికె వీధి వైసీపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాడేరు శాసన సభ్యులు, అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు,అరుకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజ రాణి కి జీకే వీధి వైసిపి మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కి అందించిన సేవలను గుర్తించి నాకి భాధ్యత ను అప్పగించినందుకు అధిష్టానం కి ధన్యవాదములు తెలుపు తున్నాన్నారు. నేను డిగ్రీ చదువు కునే సమయంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలు కు ఆకర్షుడై, అనంతరం జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పార్టీ ఆవిర్భావం నుండి అభిమానిగా, కార్యకర్త గా, పంచాయతీ పార్టీ అధ్యక్షులు గా సేవలు గతం లో అందించడం జరిగిందన్నారు, పార్టీ ఏర్పాటు తరువాత మొదటి సారిగా జరిగిన స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకున్న, అధి ష్టానం నిర్ణయం తో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాల్సి వచ్చిందన్నారు. మరుసటి ఏడాది అంటే 2014,2019,2024 శాసన సభ సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పాటుపడ్డానని ఆయన అన్నారు. గతంలో పార్టీలో సమసిన స్థానం దక్కక పోయినప్పటికీ దాదాపు 15 సంవత్సరాలు తర్వాత మండల కమిటీలో ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, ఎంపీ గుమ్మ తనుజారాణి కి ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. ఈ బాధ్యతతో మరింత ఉత్సాహంతో పనిచేసి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తానన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసే 2029లో మన అందరి నాయకుడు జగన్ అన్నను ముఖ్యమంత్రి చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. పార్టీ శ్రేణులు ఏదైనా నా సహాయం కోరితే తప్పకుండా సహాయం చేస్తానన్నారు. అన్ని వేళలలో పార్టీ కార్యకర్తల కోసం అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

సిఐ వెంకటరమణ ఎస్సై కిషోర్ వర్మ

విశాలాంధ్ర-కొయ్యూరు : ప్రజలకు ఎల్లప్పుడూ ఆపద సమయంలో అండగా నిలిచేందుకు పోలీసుల శక్తి టీం లు పనిచేస్తున్నాయని కొయ్యూరు సీఐ వెంకటరమణ, ఎస్సై కిషోర్ వర్మ తెలియజేశారు. అల్లూరి జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేర కు మండలంలోని రావణాపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సిఐ వెంకటరమణ ఎస్సై కిషోర్ వర్మ అక్కడి విద్యార్థినులతో సమావేశమయ్యారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శక్తి యాప్ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థినులకు వివరించారు. ఆపద సమయంలో మహిళలు భయపడకుండా సురక్షితంగా బయటపడే విధంగా ఆలోచన చేయాలని సూచించారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు నిత్య కృత్యంగా మారాయని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. తెలియని నెంబర్ నుండి కాల్స్ వచ్చిన, తెలియని లింకులు వచ్చిన వాటిని ఓపెన్ చేయడం వల్ల నష్టాల పాలయ్యే ప్రమాదం ఉందని అటువంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. అక్రమ అరెస్టులు అంటూ, పోలీసులమంటూ వచ్చే అపరిచిత కాల్స్ ను నమ్మి మీ వివరాలను తెలియ పరచవద్దని సూచించారు. అలాగే సైబర్ నేరాళ్ళు చూపే ఆశతో తెలియని లింకులు క్లిక్ చేసి ఓటీపీలు చెప్పడం ఆధార్ నెంబర్ బ్యాంక్ అకౌంట్ నెంబర్లను చెప్పడం వంటివి చేయరాదన్నారు. పొరపాటున సైబర్ నేరానికి గురైతే వెంటనే గంటలోపు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, లేదా %ఒఒఒ.ఎఎ.ఎంవతీషితీఱఎవ.స్తీజ.ఱఅ% వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయడం వల్ల మోసపోయిన బాధితులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. అలాగే విద్యార్థినులంతా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని వాటి మధ్య వ్యత్యాసాలను వివరించారు. ఏ వ్యక్తి అయినా బ్యాడ్ టచ్ చేస్తే వెంటనే ప్రతిఘటించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు. మహిళలంతా శక్తి యాప్ పై అవగాహన కలిగి ఉండడంతో పాటు దాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, అలాగే సైబర్ నేరాలు , మంచి స్పర్శ చెడుస్పర్శల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని తెలియపరిచారు.

ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

పెద్దబుడ్డిడి మాజీ సర్పంచ్ రేవల్ల సీతారాం నాయుడు వెల్లడి

విశాలాంధ్ర-జియ్యమ్మ వలస : ప్రజా సంక్షేమం కోసం రేయింబవళ్లు శ్రమించి నేనున్నాను అంటూ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు ప్రతినెల 1వ తేదీనే సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా పింఛనులను ఇప్పించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పెద బుడ్డిది మాజీ సర్పంచ్ రేవల్ల సీతారామనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలో గల పెదబుడ్డిడి పంచాయతీలో ఎన్ టి ఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన పాల్గొని పంపిణీ చేయడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమంలోటీడీపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి రేవల్ల రామమూర్తి నాయుడు (రాము మాస్టారు) మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన పింఛను పథకం 3000 రూపాయల నుండి ఒకేసారి 1000 రూపాయలు పెంచి 4000 రూపాయలు ఇస్తున్న ఏకైక నాయకుడని అంతేకాకుండా మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఇచ్చిన ఘనత ఆయనదని అదేవిదంగా తల్లికి వందనం పథకం కింద ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి 13 వేల రూపాయలుచొప్పున్న తల్లుల ఖాతాలో జమ చేసిన వ్యక్తి అని రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం నిధులతో కలిపి సంవత్సరానికి ప్రతి రైతుకు ఆర్థిక ఇబ్బందులు కలగకూడదనే 20వేల రూపాయలు జమ చేస్తాను అని మాట ఇచ్చి నేడు ప్రతి రైతు ఖాతా ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రెండు వేల తో పాటు రాష్ట్ర ప్రభుత్వం వాటా 5000 రూపాయలతో కలిపి మొత్తం 7000 రూపాయలు రైతన్నల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అంతేకాకుండా ప్రతి మహిళ ప్రయాణ ఇబ్బందులు పడకూడదనే ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కూటమి ప్రభుత్వమే అని అయన కొనియాడారు. కాగా పెద బుడ్డిడి గ్రామ సచివాలయ పరిధిలో ఈ నెలలో కొత్తగా సాసుబిల్లి పార్వతమ్మ పొగిరి లక్ష్మి గుమ్మిడి గౌరీశ్వరి,దూసరి సరసమ్మ సింగిడి సింహాలమ్మ నడి పిల్లి సింహాలమ్మ లకు వచ్చిన స్పౌజ్ పింఛన్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వై సురేష్ దొర అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కర్రి రాజేంద్ర నాయుడు, బలిమి వెంకటరమణ, కొండా బత్తుల కుమార్ జడ్పీ హైస్కూల్ చైర్మన్ కర్రి నారంనాయుడు గుమ్మడి వైకుంత రావు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ వై..సురేష్ దొర డిజిటల్ అసిస్టెంట్ మురారి వెటర్నరీ అసిస్టెంట్ ఎం ఈశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని తమ కృషిగా ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదం

టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు పూర్ణచంద్రరావు, బుజ్జిబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : అంజలి శనివారం రహదారి నిర్మాణం పూర్తి కావడం తమ కృషి ఫలితంగా అని ప్రచారం చేసుకోవడం వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకుల యొక్క దిగజారుదుతనానికి నిదర్శనమని తెదేపా, జనసేన మండల అధ్యక్షులు పూర్ణచంద్రరావు వంతల బుజ్జిబాబు అన్నారు. శుక్రవారం కూటమి పార్టీల నాయకులతో కలసి వారు మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైకాపా పాలనలో జరగని అభివృద్ధి నేటి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యంమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ల సారధ్యంలో మన్య ప్రాంతంలో జరుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తమ కృషి ఫలితంగానే జరుగుతున్నట్లు వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారం చేసుకుంటున్న తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. దశాబ్దాల కాలంగా రహదారి సౌకర్యానికి నోచుకోని అంజలి శనివారం పంచాయతీ కూటమి ప్రభుత్వ హయాంలో పూర్తి కావడాన్ని వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు తమ గొప్పతనంగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో గడచిన ఐదేళ్ల రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా తట్ట మట్టి వేయలేని వైకాపా నాయకులు నేడు అంజలి శనివారం రహదారి తమ కృషి ఫలితంగానే పూర్తి అయినట్లు ప్రకటనలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఒక్కరోజు కూడా అసెంబ్లీ కి వెళ్లకుండా గిరిజన ప్రజల సమస్యలపై ఏ రోజు శాసన సభలో గళం వినిపించని వైకాపా శాసన సభ్యులు తమ వల్లే అన్ని జరుగుతున్నట్లు ప్రచారం చేసుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా అంజలీ శనివారం గ్రామ కమిటి అధ్యక్షుడు చిన్న రామస్వామి, సీనియర్ నాయకులు, కిముడు నారాయణరావు, కిముడు పరమేశ్వరావు, అశోక్ గజపతి బాబు, విజయ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఆంద్రాబు లక్ష్మణ్ , చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కంఠం నాయుడు, నాయకులు చెన్నకేశవ నాయుడు, సోమేశ్ , చిన్న కాసిం వల్లీ,ఐటీడీపీ మహేంద్ర, జనసేన నాయకుడు కిముడు కృష్ణమూర్తి. కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.